ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :148 మంగళవారం మార్చి 24 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## అక్కడ దళారులను బ్రోకర్లను కలిసి అమ్యామ్యాలు మాట్లాడుకుంటేనే రిజిస్ట్రేషన్లు చేసే పరిస్థితి

## నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయంలో...


## ఆ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖలో అవినీతి 'కోడ్' భాష! సామాన్యుడి రక్తం పీల్చుతున్న వసూళ్ల దందా!నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయం అవినీతికి అలవాటుపడ్డ రవాణా శాఖ అధికారుల అక్రమ ఆదాయం రోజుకు కొన్ని లక్షల్లో పైమాటే అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయ పరిసరాల్లోని ఏజెంట్ల ద్వారా పనులు చక్కబెడుతున్న అధికారులు, వారి స్థాయిని బట్టి వాటాలు పంచుకుంటున్నట్లు సమాచారం. కొన్నేళ్లుగా ఈ లంచాల వ్యవహారం అటెండర్ నుండి అధికారి వరకు యథేచ్ఛగా సాగుతోందనేది బహిరంగ రహస్యం. అయినప్పటికీ, అధికారుల అక్రమ దందాపై శాఖాపరంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనర్హం. నల్లగొండ జిల్లా మిర్యాల గూడ రవాణా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న కొంత మంది ఉద్యోగులు కొన్ని ఏళ్లుగా ఇక్కడే పని చేస్తూ పాతుకుపోయారు. మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు కూడా వీరే చెప్పింది ఫైనల్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. బాస్‌లు కూడా కింది స్థాయి ఉద్యోగులతో చేతులు కలపడంతో ఈ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది.లిఅడిగినంత ఇవ్వాల్సిందే! వాహనదారులపై అదనపు భారం!లిమిర్యాలగూడ రవాణా శాఖలో వాహనదారులకు లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ వంటి కార్యకలాపాల కోసం ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ, ఏజెంట్ల ద్వారా వెళ్తేనే ఎలాంటి పనైనా వెంటనే పూర్తయ్యే అవకాశం ఉంది. ఇందు కోసం ఏజెంట్ కు అడిగినంత ముట్టజెప్పాల్సిందే. వీటికి తోడు వాహనాల ఫిట్‌నెస్‌లు, పేర్ల మార్పిడిలకు కూడా అదనంగా గుంజుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు.జిల్లాలో ఇసుక, గ్రానైట్ రవాణా చేసే లారీలు పెద్ద సంఖ్యలో తిరుగుతున్నాయి. ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తున్నందున రోడ్లు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటిని నివారించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించాలి. కానీ, లారీ యాజమానుల నుంచి నెలవారీ మామూళ్లు వసూళ్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.




(తెలంగాణ స్టేట్ బ్యూరో, ప్రత్యేక కథనం, నల్లగొండ జిల్లా మిర్యాలగూడ గూడ)// (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కథనంలో భాగంగా ): నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయం నాడు అవినీతికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. సామాన్యుల నుండి డబ్బులు గుంజుతూ, ఇక్కడ ప్రతి పనికి ఒక రేటు అంటూ అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిపోయింది. ఈ కార్యాలయంలో అధికారులకు, సిబ్బందికి చట్టాల కంటే 'కోడ్' భాష, 'సంఖ్యలు' మాత్రమే ముఖ్యం. 'ఫైల్ పై కోడ్' పేరుతో సాగుతున్న ఈ అక్రమ దందా, సామాన్యుడి నరనరాన డబ్బులు గుంజుతూ, ప్రజలను నిస్సహాయ స్థితిలోకి నెట్టేస్తోంది.'కోడ్' భాషలో అవినీతికి అంకురార్పణ! నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయంలో దరఖాస్తుదారుల పత్రాలను ముందుగా చూడరు, దానికి బదులుగా దరఖాస్తు వెనకాల ఉన్న సంఖ్యను మాత్రమే చూస్తారు. ఈ 'కోడ్' భాషలోనే కార్యాలయంలోని అధికారులు, బ్రోకర్లు మాట్లాడుకుంటారు. ప్రతి ఫైల్‌కు ఒక ప్రత్యేకమైన 'కోడ్' వేస్తారు. ఈ కోడ్ సంఖ్యను బట్టి ఫైల్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. వారి భాషలో సరైన 'కోడ్' ఉంటేనే చకచకా పని పూర్తవుతుంది. 'కోడ్' తప్పు అయితే ఎన్ని రోజులు తిరిగినా, ఎంత మంది చెప్పినా అ పని




పూర్తవదు. కరీంనగర్ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయంలో ఒక 'కోడ్‌కు' ఉన్న విలువ మనుషులకు, వారి అవసరాలకు లేకపోవడం దారుణం.అక్కడ దళారులను, బ్రోకర్లను కలిసి అమ్యామ్యాలు మాట్లాడుకుని, 'కోడ్' వేస్తేనే ఇక్కడ కార్యాలయంలో పని పూర్తవుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్రాలన్నీ సక్రమంగా ఉన్నా కూడా పని జరగదు. అవినీతి ఇక్కడ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లుతోంది. అధికారుల కనుసన్నల్లోనేదళారుల వ్యవహారం: అధికారులు కళ్ళు మూసుకున్నారా? నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు ఉంటుంది. ఒక్కో పనికి ఒక్కో అధికారిని కలవాల్సి ఉంటుంది. సాక్షాత్తు కౌంటర్‌లోని అధికారి కూడా దరఖాస్తు వెనుక వైపు 'మీ బ్రోకర్ ఎవరు, అతని పేరు కోడ్ రూపంలో రాయమని' అడుగుతారు. ఒకవేళ దరఖాస్తుదారుడు నేరుగా వచ్చామని చెప్తే, దరఖాస్తు ఏదో ఒక కారణంతో పక్కకు వెళ్ళిపోతుంది. కింది స్థాయి ఉద్యోగులను గాడిలో పెట్టాల్సిన అధికారులే అవినీతికి పాల్పడితే, సిబ్బంది సరైన మార్గంలో ఎలా నడుస్తారు? అందుకే నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయం అవినీతికి అడ్డాలుగా మారిపోయాయి.వాహనదారులు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్లు, పాత వాహనాలకు నంబర్లు వంటి ఏ పనులు చేయించుకోవాలన్నా నేరుగా ఆర్టీఓ కార్యాలయంలోకి వెళితే పనులు కావడం లేదు. డ్రైవింగ్ సరిగ్గా రాకపోయినా, వాహనాలు ఉండి లైసెన్సులు లేకపోయినా, దళారుల వద్దకు పోయి వారు చెప్పిన 'ఫీజులు' చెల్లిస్తే పనులు అయిపోతాయి. ఈ తంతు మొత్తం అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పాతుకుపోయిన అక్రమ వసూళ్లు: అధికారులకు వాటాలు!నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయం అవినీతికి అలవాటుపడ్డ రవాణా శాఖ అధికారుల అక్రమ ఆదాయం రోజుకు కొన్ని లక్షల్లో పైమాటే అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయ పరిసరాల్లోని ఏజెంట్ల ద్వారా పనులు చక్కబెడుతున్న అధికారులు, వారి స్థాయిని బట్టి వాటాలు పంచుకుంటున్నట్లు సమాచారం. కొన్నేళ్లుగా ఈ లంచాల వ్యవహారం అటెండర్ నుండి అధికారి వరకు యథేచ్ఛగా సాగుతోందనేది బహిరంగ రహస్యం. అయినప్పటికీ, అధికారుల అక్రమ దందాపై శాఖాపరంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనర్హం. నల్లగొండ జిల్లా మిర్యాల గూడ రవాణా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న కొంత మంది ఉద్యోగులు కొన్ని ఏళ్లుగా ఇక్కడే పని చేస్తూ పాతుకుపోయారు. మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు కూడా వీరే చెప్పింది ఫైనల్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. బాస్‌లు కూడా కింది స్థాయి ఉద్యోగులతో చేతులు కలపడంతో ఈ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది.లిఅడిగినంత ఇవ్వాల్సిందే! వాహనదారులపై అదనపు భారం! మిర్యాలగూడ రవాణా శాఖలో వాహనదారులకు లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ వంటి కార్యకలాపాల కోసం ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ, ఏజెంట్ల ద్వారా వెళ్తేనే ఎలాంటి పనైనా వెంటనే పూర్తయ్యే అవకాశం ఉంది. ఇందు కోసం ఏజెంట్ కు అడిగినంత ముట్టజెప్పాల్సిందే. వీటికి తోడు వాహనాల ఫిట్‌నెస్‌లు, పేర్ల మార్పిడిలకు కూడా అదనంగా గుంజుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు.జిల్లాలో ఇసుక, గ్రానైట్ రవాణా చేసే లారీలు పెద్ద సంఖ్యలో తిరుగుతున్నాయి. ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తున్నందున రోడ్లు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటిని నివారించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించాలి. కానీ, లారీ యాజమానుల నుంచి నెలవారీ మామూళ్లు వసూళ్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఉన్న కొంత మంది అధికారులకు, ప్రజాప్రతినిధులకు నెలవారీగా మామూళ్లు ముట్టజెప్పుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.జిల్లా కలెక్టర్, అవినీతి నిరోధక శాఖ దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది!ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, ఏసీబీ, విజిలెన్స్ అధికారులు నల్లగోండ జిల్లా మిరియాల గూడ రవాణా శాఖ అక్రమ వసూళ్ల పరంపరపై దృష్టి సారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ప్రజలు కోరుతున్నారు. ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్న ఈ అవినీతి వ్యవస్థపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :148 మంగళవారం మార్చి 24 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ప్రపంచ శాంతికి గ్రహణం...

- ఉత్సవ విగ్రహంలా మారిన ఐక్యరాజ్యసమితి!
- నిస్సహాయ స్థితిలో అంతర్జాతీయ సంస్థలు
- ముదురుతున్న యుద్ధ మేఘాలు
- సామాన్యుల ప్రాణాలకు రక్షణ కరువు
- భారత్ వంటి దేశాలకు దక్కని ప్రాతినిధ్యం



మార్చి 23 (మనప్రజాప్రతినిధి): రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచంలో మరో మహా సంగ్రామం రాకూడదని, దేశాల మధ్య తలెత్తే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే ఉన్నత ఆశయంతో ఐక్యరాజ్యసమితి ఏర్పడింది. అయితే ప్రస్తుత 2026 నాటి పరిస్థితులను గమనిస్తే, ఆ ఆశయాలన్నీ అటకెక్కాయనిపిస్తోంది. ఒకవైపు రష్యా-ఉక్రెయిన్ మధ్య ఏళ్ల తరబడి సాగుతున్న యుద్ధం, మరోవైపు అమెరికా-ఇరాన్ మధ్య హోర్ముజ్ జలసంధి వేదికగా చెలరేగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం అంచులకు నెట్టివేస్తున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయాల్లో శాంతిని నెలకొల్పాల్సిన ఐక్యరాజ్యసమితి కేవలం ఖండనలు, ప్రకటనలకే పరిమితం కావడం విచారకరం. శక్తివంతమైన దేశాలు తమ ప్రయోజనాల కోసం అంతర్జాతీయ నిబంధనలను తుంగలో తొక్కుతున్నా, ఐరాస కేవలం ఒక ప్రేక్షక పాత్రకు మాత్రమే పరిమితమవ్వడం ఆ సంస్థ ఉనికినే ప్రశ్నార్థకం చేస్తోంది. భద్రతా మండలిలో చర్చలు కేవలం మాటల యుద్ధాలకే పరిమితమవుతున్నాయి తప్ప, యుద్ధ భూమిలో రక్తం చిందకుండా ఆపే సాహసోపేతమైన నిర్ణయాలు వెలువడడం లేదు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఉన్న ఐదు శాశ్వత సభ్య దేశాలకు ఉన్న 'వీటో' అధికారం నేడు ప్రపంచ శాంతికి అతిపెద్ద అడ్డంకిగా మారింది. ఏదైనా ఒక దేశం దురాక్రమణకు పాల్పడినప్పుడు దానిని అడ్డుకోవడానికి చేసే తీర్మానాలను, ఆ దేశానికి మద్దతు ఇచ్చే మరో అగ్రరాజ్యం వీటో ద్వారా అడ్డుకుంటోంది. రష్యా-ఉక్రెయిన్ విషయంలో కానీ, ఇప్పుడు ఇరాన్ వ్యవహారంలో కానీ ఇదే పరిస్థితి పునరావృతమవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా వలసవాదం పోయి, ప్రజాస్వామ్యం విస్తరించిన నేటి కాలంలో కూడా ఐరాస నిర్మాణం ఇంకా 1945 నాటి పాత పద్ధతుల్లోనే ఉండడం పెద్ద లోపం. భారత్ వంటి ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థలు మరియు అత్యధిక జనాభా కలిగిన దేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం లేకపోవడం వల్ల అంతర్జాతీయ నిర్ణయాల్లో సమతుల్యత లోపిస్తోంది. కేవలం కొన్ని దేశాల గుత్తాధిపత్యం నడుస్తుండడం వల్ల మిగిలిన ప్రపంచ దేశాల గొంతు ఐరాస వేదికపై వినిపించడం లేదు. ఆఫ్రికా, లాటిన్ అమెరికా మరియు ఆసియా ఖండాలలోని మెజారిటీ దేశాల సమస్యల కంటే, అగ్రరాజ్యాల వ్యూహాత్మక ప్రయోజనాలకే ఈ సంస్థ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.

2

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలపై బీఆర్ఎస్ నిరసన



- గన్ పార్క్ వద్ద ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆందోళన
- పేద విద్యార్థుల సమస్యలపై ప్లకార్డులతో నిరసన
- అసెంబ్లీ వరకు ర్యాలీగా మారిన నిరసన కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 23 (మనప్రజాప్రతినిధి): ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్ పార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. విద్యార్థుల భవిష్యత్తుతో సంబంధం ఉన్న ఈ అంశాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. నిరసన సందర్భంగా నాయకులు "ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు కొర్రీలు పేద విద్యార్థులకు వర్రీలు" అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఫీజులు చెల్లించలేక అనేక మంది విద్యార్థులు చదువులు కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆలస్యాల వల్ల కళాశాలలపై కూడా ఆర్థిక భారం పడుతోందని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోతే పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. విద్యా వ్యవస్థలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం గన్ పార్క్ నుంచి అసెంబ్లీ వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పార్టీ కార్యకర్తలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు కూడా పాల్గొని ప్రభుత్వంపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నగరంలో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశం రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారుతున్న నేపథ్యంలో, ఈ నిరసన కార్యక్రమం మరింత చర్చనీయాంశంగా మారింది. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం త్వరగా స్పందించాలని బీఆర్ఎస్ నాయకులు మరోసారి డిమాండ్ చేశారు.

# ఆర్థిక కార్యదర్శిపై.... హైకోర్టు ఆగ్రహం

- బకాయిల చెల్లింపులపై ప్రభుత్వం నిర్లక్ష్యం
- కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంపై తీవ్ర అసహనం
- అర్ధరాత్రి అయినా కోర్టుకు హాజరు కావాలని ఆదేశం

హైదరాబాద్, మార్చి 23 (మనప్రజాప్రతినిధి): రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు, బెనిఫిట్స్ చెల్లింపుల విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండేళ్లుగా తమకు రావాల్సిన బకాయిలు చెల్లించడంలేదని పలువురు రిటైర్డ్ ఉద్యోగులు కోర్టును ఆశ్రయించగా, వారికి వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలని గతంలోనే కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే కోర్టు ఆదేశాలు ఇచ్చి ఏడాది గడిచినా ఇప్పటికీ బకాయిలు చెల్లించకపోవడంతో బాధితులు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు, ఆర్థిక కార్యదర్శి వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాలని ముందే ఆదేశించింది. కానీ ఆదేశాలను పట్టించుకోకుండా ఆర్థిక కార్యదర్శి హాజరు కాకపోవడం న్యాయమూర్తిని తీవ్రంగా ఆగ్రహానికి గురిచేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫు న్యాయవాది అసెంబ్లీ సమావేశాల కారణంగా ఆర్థిక కార్యదర్శి హాజరు కాలేదని కోర్టుకు తెలియజేశారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి, అసెంబ్లీ సమావేశాలు ముందుగానే తెలుసు కాబట్టి కోర్టుకు సమాచారం ఇవ్వాల్సిందని స్పష్టం చేశారు. ముందస్తుగా తెలియజేసి ఉంటే మినహాయింపు ఇచ్చేవాళ్లమని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాలను పట్టించుకోకపోవడం గంభీరమైన విషయమని, దీనిని తేలికగా తీసుకోబోమని న్యాయమూర్తి హెచ్చరించారు. ప్రభుత్వం తరఫున సముచిత సమాధానం లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ధిక్కరణ చర్యలు తప్పవని సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈరోజు ఎంత రాత్రైనా ఆర్థిక కార్యదర్శి వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాల్సిందేనని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని మరోసారి గుర్తుచేసింది. ఈ పరిణామం రాష్ట్ర పరిపాలనలో చర్చనీయాంశంగా మారింది




# అసెంబ్లీ ముట్టడి... ముందు బీజేపీ నేతల అరెస్టులపై తీవ్ర విమర్శలు

- ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆక్షేపణ
- ప్రభుత్వంపై పోరాటాన్ని అణచివేతగా అభివర్ణన
- అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలనే డిమాండ్

హైదరాబాద్, మార్చి 23 (మనప్రజాప్రతినిధి): అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సిద్ధమైన బీజేపీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన ముందస్తు అరెస్టులపై తీవ్ర రాజకీయ వివాదం నెలకొంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుతో పాటు పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని పార్టీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, అవినీతి, అరాచక పాలనతో రాష్ట్రాన్ని అధోగతి వైపు నెడుతున్న ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సిద్ధమైన నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు. ప్రజల తరఫున పోరాడే నాయకులను అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రశ్నించే స్వరాలను అణచివేయడానికి అరెస్టులను ఆయుధంగా ఉపయోగించడం పిరికిపంద చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే భయపెట్టే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. అరెస్టులతో ప్రజల ఆగ్రహాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. జైలు గోడలు ప్రజా ఉద్యమాలను ఆపలేవని, అణచివేత ధోరణి ప్రభుత్వ పతనానికి దారితీస్తుందని ఈటల రాజేందర్ హెచ్చరించారు. ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. అక్రమంగా అరెస్టు చేసిన ఎన్. రామచందర్ రావు మరియు ఇతర కార్యకర్తలను ఎటువంటి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో ఉద్రిక్తతను మరింత పెంచే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.






# ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం ప్రైవేట్ మెంబర్ బిల్లు



- స్పీకర్‌కు నోటీసు అందజేసిన కేటీఆర్
- అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు అనుమతి కోరిన బీఆర్ఎస్ నేతలు
- గ్యారంటీల అమలుకు చట్ట పరిరక్షణ లక్ష్యంగా బిల్లు

హైదరాబాద్, మార్చి 23 (మనప్రజాప్రతినిధి): రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్న ఆరు గ్యారంటీల అంశంపై బీఆర్ఎస్ పార్టీ కీలక అడుగు వేసింది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లుకు సంబంధించిన నోటీసును అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు

2

మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

మంగళవారం మార్చి 24 2026



# ప్రపంచ శాంతికి గ్రహణం

మెదటి పేజీ తరువాయి



యుద్ధాల వల్ల కేవలం సైనికులు మాత్రమే కాకుండా, లక్షలాది మంది సామాన్య ప్రజలు, మహిళలు, చిన్నారులు బలైపోతున్నారు. ఆహార భద్రత దెబ్బతిని ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసు విచ్ఛిన్నమవుతోంది మరియు చమురు ధరల పెరుగుదల వల్ల సామాన్యుడి బతుకు భారమవుతోంది. ఇంత జరుగుతున్నా, యుద్ధం చేస్తున్న దేశాలపై కఠినమైన ఆంక్షలు విధించడంలో లేదా వారిని చర్చల టేబుల్ వద్దకు తీసుకురావడంలో ఐరాస దౌత్యం విఫలమవుతోంది. ఐరాసకు సొంతంగా శాంతి పరిరక్షక దళాలు ఉన్నప్పటికీ, అవి కేవలం రక్షణ చర్యలకే తప్ప యుద్ధాన్ని ఆపే స్థాయిలో లేవు. దీనివల్ల బలమున్న దేశం బలహీనమైన దేశంపై దాడి చేయడం అనేది ఒక సాధారణ అంశంగా మారిపోయింది, ఇది అంతర్జాతీయ అరాచకత్వానికి దారితీస్తోంది. బాంబుల వర్షంలో చిక్కుకున్న పౌరులకు రక్షణ కల్పించడంలో గానీ, వారికి అవసరమైన మానవతా సాయాన్ని అందించడంలో గానీ అంతర్జాతీయ సంస్థలు ఆశించిన స్థాయిలో స్పందించలేకపోవడం విచారకరం. అంతర్జాతీయ న్యాయస్థానం జారీ చేసే ఆదేశాలను కూడా దేశాలు లెక్కచేయడం లేదంటే, అంతర్జాతీయ చట్టాలకు ఎంతటి దుస్థితి పట్టిందో అర్థం చేసుకోవచ్చు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నేడు పెనవేసుకుపోయి ఉంది, కాబట్టి ఒక చోట జరిగే యుద్ధం ప్రపంచమంతా ప్రభావం చూపుతోంది. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతల వల్ల హోర్ముజ్ జలసంధి మూతపడితే చమురు ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉండవు, ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. ఇలాంటి ఆర్థిక సంక్షోభాలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఐరాసపై ఉంది, కానీ అగ్రరాజ్యాల మధ్య ఉన్న పంతాలు వ్యాపార మార్గాలను దెబ్బతీస్తున్నా ఐరాస మౌనంగా ఉంటోంది. ఆయుధాల పోటీని నియంత్రించడంలో కూడా ఐరాస పాత్ర శూన్యంగా మారింది మరియు అణ్వాయుధాల వ్యాప్తిని అరికట్టే ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. శక్తివంతమైన దేశాలు తమ ఆయుధ సంపత్తిని పెంచుకుంటూ పోతుంటే, వాటిని ప్రశ్నించే ధైర్యం ఈ సంస్థకు లేదు. అంతరిక్షంలో ఆయుధాల మోహరింపు నుండి సైబర్ యుద్ధాల వరకు నేడు ముప్పు అనేక రూపాల్లో ఉంది, కానీ ఐరాస యంత్రాంగం పాతకాలపు పద్ధతుల్లోనే పనిచేస్తుండడం వల్ల ఆధునిక కాలపు సవాళ్లను ఎదుర్కోలేకపోతోంది. చివరగా, ఐక్యరాజ్యసమితి కేవలం ఒక భవనంలా లేదా చర్చా వేదికలా మిగిలిపోకూడదంటే తక్షణమే సమూలమైన సంస్కరణలు చేపట్టాలి. వీటో అధికారాన్ని నియంత్రించడం లేదా సభ్య దేశాల సంఖ్యను పెంచడం ద్వారా మరింత ప్రజాస్వామ్యబద్ధంగా మార్చాలి. అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పులను ప్రతి దేశం తప్పనిసరిగా పాటించేలా కఠిన నిబంధనలు తీసుకురావాలి, లేనిపక్షంలో గతంలో 'లీగ్ ఆఫ్ నేషన్స్' ఎలాగైతే రెండవ ప్రపంచ యుద్ధాన్ని ఆపలేక అంతరించిపోయిందో, ఐరాస కూడా అదే బాటలో పయనించే ప్రమాదం ఉంది. ప్రపంచ శాంతి అనేది కేవలం కాగితాల మీద ఉండే నినాదం కాకుండా, చేతల్లో చూపాల్సిన బాధ్యత ఐరాస మరియు ప్రపంచ దేశాల పైన ఉంది. మానవజాతి మనుగడ కోసమైనా అంతర్జాతీయ సంస్థలు తమ నిస్సహాయతను వీడి క్రియాశీలకంగా మారాల్సిన సమయం ఆసన్నమైంది. రాబోయే తరాలకు యుద్ధాలు లేని ప్రపంచాన్ని అందించాలంటే, ఇప్పటికైనా అంతర్జాతీయ సంస్థలు నిద్ర మేల్కొని అగ్రరాజ్యాల ఆధిపత్యాన్ని ప్రశ్నించే స్థాయికి ఎదగాలి.

# ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం ప్రైవేట్ మెంబర్ బిల్లు



గ్యారంటీలను కేవలం రాజకీయ వాగ్దానాలుగా కాకుండా చట్టబద్ధ హక్కులుగా మార్చాలనే ఉద్దేశంతో ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ బిల్లు అమలులోకి వస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ఈ కీలక అంశాన్ని సభలో చర్చకు తీసుకురావడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం తన బాధ్యతలను మరింత పారదర్శకంగా నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు.స్పీకర్‌తో పాటు అసెంబ్లీ సెక్రటరీకి కూడా బిల్లుకు సంబంధించిన నోటీసులను కేటీఆర్ మరియు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందజేశారు. ఈ చర్యతో ఆరు గ్యారంటీల అంశం అసెంబ్లీలో ప్రధాన చర్చాంశంగా మారే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పరిణామంతో రాష్ట్ర రాజకీయాల్లో చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆరు గ్యారంటీల అమలు, వాటికి చట్టబద్ధత కల్పించే దిశగా బీఆర్ఎస్ తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్తులో రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# ఈ-సేవ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

**- పన్నుల వసూళ్లపై కలెక్టర్ దృష్టి**
**- నక్కలగుట్ట ఈ-సేవ కేంద్రంలో పరిశీలన**
**- వార్డుల వారీగా పన్నుల వసూళ్లపై సమీక్ష**
**- వేగవంతమైన వసూళ్లతో ప్రజా సేవల మెరుగుదలకు ఆదేశాలు**



హనుమకొండ, మార్చి 23 (మనప్రజాప్రతినిధి): ప్రజా సేవల మెరుగుదలతో పాటు బాధ్యతాయుత పరిపాలన లక్ష్యంగా హనుమకొండలోని నక్కలగుట్ట ఈ-సేవ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి కేంద్రంలో జరుగుతున్న సేవల విధానం, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను సమీక్షించారు. తనిఖీ సందర్భంగా ఈ-సేవ కేంద్రంలో పన్నుల చెల్లింపులు, సేవల అందుబాటు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే విషయాన్ని తెలుసుకుని, సేవలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేవల అందజేతలో పారదర్శకత, సమయపాలన కీలకమని పేర్కొన్నారు.అదేవిధంగా వివిధ వార్డుల్లో పన్నుల వసూళ్ల పురోగతిపై కూడా సమీక్ష నిర్వహించారు. వసూళ్లు ఆశించిన స్థాయిలో లేవని గమనించి, అధికారులు వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి వార్డులో లక్ష్యాలను నిర్దేశించి, వాటిని సమయానికి పూర్తి చేసేలా కృషి చేయాలని సూచించారు.పన్నుల వసూళ్లు పెరిగితేనే నగరాభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, సేవలు అందించాలంటే సమయానికి పన్నులు వసూలు కావడం అత్యంత అవసరమని తెలిపారు. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేస్తూ, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాధ్యతాయుత పరిపాలన ద్వారా ప్రజల్లో నమ్మకం పెంపొందించాల్సిన అవసరం ఉందని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# సీఆర్డీఏ వద్ద రాజధాని అభివృద్ధి వేదిక ఆందోళన

**- 100 కిలోమీటర్ల పాదయాత్రతో డిమాండ్ల ప్రతిధ్వని**
**- ఇళ్ల స్థలాలు, పింఛన్లు, పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి**
**- కార్మికుల వేతనాల పెంపుపై ప్రభుత్వానికి పిలుపు**




అమరావతి, మార్చి 23 (మనప్రజాప్రతినిధి): రాజధాని ప్రాంత సమస్యల పరిష్కారాన్ని కోరుతూ రాజధాని అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో సీఆర్డీఏ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది. ఈ కార్యక్రమానికి రాజధాని పరిధిలోని 29 గ్రామాల నుంచి రైతులు, కూలీలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పలువురు మహిళలు, వృద్ధులు కూడా పాల్గొని తమ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.రాజధాని అభివృద్ధి వేదిక నాయకులు ఇటీవల చేపట్టిన 100 కిలోమీటర్ల పాదయాత్ర ఈ ఆందోళనకు ప్రధాన నేపథ్యంగా నిలిచింది. పాదయాత్ర సమయంలో గ్రామాల్లో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని ఒక నివేదికగా సిద్ధం చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ నివేదికను ప్రభుత్వం ముందుంచి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఆందోళనలో పాల్గొన్న ప్రజలు ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, పింఛన్లు, భూముల పట్టాలపై తమ డిమాండ్లను స్పష్టంగా వెల్లడించారు. చాలా మంది ఇప్పటికీ నివాస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, పింఛన్ల కోసం వృద్ధులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. భూములపై హక్కులు ఉన్నప్పటికీ పట్టాలు ఇవ్వడంలో ఆలస్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి ప్రాంతంలో అభివృద్ధి పనులు మందగించిన నేపథ్యంలో ప్రజల్లో నిరాశ పెరిగిందని నాయకులు పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కొరత, రోడ్లు, నీటి సౌకర్యాలు వంటి అంశాల్లో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాజధాని నిర్మాణం వేగవంతం చేసి ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు. ఇక రాజధాని ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని ఆందోళనకారులు తెలిపారు. సరైన వేతనాలు లేక జీవనోపాధి కష్టంగా మారిందని, ధరల పెరుగుదల దృష్ట్యా వేతనాలను పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

# ఢిల్లీ పేలుడు కేసులో ఎన్ఐఏ సోదాలు విస్తరణ

**-జమ్ముకశ్మీర్‌లో పలు ప్రాంతాల్లో తనిఖీలు**
**-ఆయుధాల సరఫరా నెట్‌వర్క్‌పై దర్యాప్తు**
**-అరెస్టుల సంఖ్య 11కి పెరిగినట్లు ఎన్ఐఏ వెల్లడి**



న్యూఢిల్లీ, మార్చి 23 (మనప్రజాప్రతినిధి): దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన పేలుడు కేసులో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ దర్యాప్తును మరింత విస్తరించింది. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుంచే తనిఖీలు ప్రారంభించి కీలక ఆధారాలను సేకరిస్తున్నారు. హంద్వారా ప్రాంతంలో ఓ వ్యాపారి నివాసంలో ఎన్ఐఏ ప్రత్యేకంగా సోదాలు నిర్వహించింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన వ్యక్తులకు ఆయుధాలు సరఫరా చేసిన నెట్‌వర్క్‌తో ఆ వ్యాపారికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ సోదాల్లో పలు ముఖ్యమైన పత్రాలు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.



ఇదివరకే పుల్వామా, కుల్గాం, శోపియాన్, బారాముల్లా, కుప్వారా జిల్లాల్లో కూడా ఎన్ఐఏ విస్తృత తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అయితే జమ్ముకశ్మీర్‌లో ఇటీవల చోటుచేసుకున్న నిరసనల కారణంగా కొంతకాలం దర్యాప్తు మందగించినట్లు సమాచారం. అయినప్పటికీ ప్రస్తుతం సోదాలను మరింత వేగవంతం చేశారు.ఢిల్లీ పేలుడు ఘటనలో సూసైడ్ బాంబర్ ఉమర్ నబీకి ఆయుధాలు సరఫరా చేసిన మరో ఇద్దరిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. వీరు స్లీపర్ సెల్స్‌గా పనిచేస్తూ ఉగ్ర సంస్థలకు సమాచారం చేరవేస్తున్నట్లు విచారణలో తేలిందని అధికారులు తెలిపారు. ఈ అరెస్టులతో కేసులో కీలక పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టైన వారి సంఖ్య 11కి చేరినట్లు ఎన్ఐఏ వెల్లడించింది. ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించి పూర్తి స్థాయి నెట్‌వర్క్‌ను బహిర్గతం చేసే దిశగా దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. దేశ భద్రత దృష్ట్యా ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు.

# కొల్హాపూర్ ఆలయంలో ఉద్రిక్తత.... భక్తులపై పూజారుల దాడి

**-హారతి సమయంలో ఘర్షణకు దారి తీసిన ఘటన**
**-భక్తులను ఈడ్చుకెళ్లి దాడి చేసిన పూజారులు**
**-వైరల్ వీడియోతో వెలుగులోకి వచ్చిన ఘటన**



ముంబై, మార్చి 23 (మనప్రజాప్రతినిధి): మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో ఉన్న జ్యోతిబా ఆలయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివారం ఉదయం ప్రత్యేక పూజల సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చిన సమయంలో పూజారులు కొందరు భక్తులపై దాడి చేసిన ఘటన సంచలనంగా మారింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పెద్ద

3


# కొల్హాపూర్ ఆలయంలో ఉద్రిక్తత భక్తులపై పూజారుల దాడి




ఎత్తున చర్చకు దారి తీసింది. సాంప్రదాయ ప్రదక్షిణ, హారతి కార్యక్రమాల సమయంలో కొందరు భక్తులు అనుచితంగా ప్రవర్తించినట్లు ఆలయ ట్రస్ట్ తెలిపింది. కార్యక్రమానికి అంతరాయం కలిగించడంతో పాటు పూజారులపై గులాల్ విసిరినట్లు ఆరోపించింది. పలుమార్లు హెచ్చరించినప్పటికీ వారు వినిపించుకోలేదని ట్రస్ట్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ గందరగోళంలో పూజారుల సాంప్రదాయ తలపాగాలు కిందపడిపోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. దీంతో ఆగ్రహించిన పూజారులు సుమారు 20 మంది కలిసి ఆ భక్తులను ఆలయ ప్రాంగణంలోకి ఈడ్చుకెళ్లి దాడి చేసినట్లు సమాచారం. అక్కడ నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించిన వారిని తిరిగి లాగి కొట్టినట్లు వీడియోలో కనిపిస్తోంది. పిడిగుద్దులు కురిపిస్తూ తీవ్రంగా దాడి చేయడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. బాధితులను రక్షించి, అక్కడి పరిస్థితిని నియంత్రించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ పూజారుల ప్రవర్తనపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అయితే ఆలయ పవిత్రతను కాపాడే క్రమంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. ఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# ఇరగవరం...ఏలేటిపాడు రహదారి పనులు వేగవంతం

**- ఏళ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు**
**- నాణ్యత ప్రమాణాలతో పనులు ముమ్మరంగా కొనసాగింపు**
**- ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలపై దృష్టి**





ఇరగవరం, మార్చి 23 (మనప్రజాప్రతినిధి): ఇరగవరం ఏలేటిపాడు మధ్య రహదారి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొన్న రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ఈ పనులు చేపట్టబడుతున్నాయి. స్థానిక ప్రజలకు ఇది ఎంతో కీలకమైన మార్పుగా నిలవనుంది. ప్రస్తుతం రహదారి నిర్మాణ పనులు పూర్తి వేగంతో సాగుతున్నాయి. మట్టిపనులు, రహదారి స్థిరీకరణ, డ్రైనేజ్ ఏర్పాట్లు వంటి కీలక దశలను అధికారులు పర్యవేక్షణలో చేపడుతున్నారు. ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పనులు కొనసాగు తున్నాయి. ఈ రహదారి పూర్తయితే ఇరగవరం, ఏలేటిపాడు ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యం గణనీయంగా మెరుగుపడనుంది. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులకు ప్రయాణం సులభతరం కావడంతో పాటు స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఊతం లభించనుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఈ రహదారి కీలకంగా మారనుంది. అధికారులు పనులను వేగవంతంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన అరిమిల్లి రాధాకృష్ణకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రాంతీయ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఫలితంగా ఈ రహదారి నిర్మాణం వేగవంతమైందని ప్రజలు పేర్కొంటున్నారు.

# 424 హామీల అమలు సంగతేంది



మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి: తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టాలన్న కుటీల పన్నాగంతో 6 గ్యారెంటీల పేరుతో 424 హామీల అమలుపరిచే సంగతేందో తేల్చాలని రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న గరిడేపల్లి భాజపా నాయకత్వాన్ని స్థానిక ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం దారుణమైన దుశ్చర్యని భాజపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు,, టెలికాం అడ్వైజర్ కమిటీ మాజీ బోర్డు మెంబర్ పోకల వెంకటేశ్వర్లు అక్రోషించారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో వారు మాట్లాడుతూ తుగ్లక్ పాలనలా బీఆర్ఎస్ పాలన కొనసాగిందని.. వారి కంటే మేమేం తక్కువ అన్నట్టు కాంగ్రెసోళ్లు ఔరంగ జేబు పాలనను మైమరిపిస్తున్నారని మండిపడ్డారు. జాబు క్యాలెండర్ జారిపోయిందని, దివ్యాంగ వృద్ధుల కొత్త పెన్షన్లు మూగబోయాయని, విద్యార్థినిల స్కూటీలు గల్లంతయ్యాయని, మహిళలకు చేయూత మంటగలిసిందని, కౌలు రైతుల పథకం కాలగర్భంలో కలిసిశీదని, నిరుద్యోగ భృతి కినివాళులర్పించారని, కళ్యాణ లక్ష్మి పథకం కథమైశీది, అంగన్వాడీల జీవితం అన్యాక్రాంతం ఇలా చెప్పుకుంటూ పోతే చేంతాడంత హామీల అమలు సంగతేందో తేల్చాలన్నారు. అన్నిశీటికంటే ముఖ్యమైన హామీలలో ఒకటైన తెలంగాణ మలిదశపోరాట యోధుల గుర్తింపు, ఇంటి స్థలం, పింఛన్లు ఇస్తామని ఎన్నికల హామీలో పొందుపరిచి నేడు కెసిఆర్ లా వెన్నుపోటు రాజకీయాలకు బాటలు పరుస్తున్న రేవంత్ సర్కారు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు, పొనుగోడు మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షులు షేక్ మీరా, జిల్లా నాయకులు రావుల ఆంజనేయులు, మండల నాయకులు పాతకోటి సైదిరెడ్డి తదితరులున్నారు.

# ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ గా పోలిశెట్టి వెంకటేశ్వర్లు




నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక): నేరేడుచర్లకు చెందిన పోలిశెట్టి వెంకటేశ్వర్లు ను మోటివేషనల్ స్పీకర్గా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. నల్గొండ లోని ఒక ప్రైవేటు హోటల్లో జరిగిన కార్యక్రమంలో నేషనల్ హెడ్ బోర్డ్ మెంబర్ నూనె సుదర్శన్ చేతుల మీదుగా మోటివేషనల్ స్పీకర్గా సర్టిఫికెట్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా నేరేడుచర్ల ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ మరియు నా రీసెల్ రీజినల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమరి బాధ్యతగా సమాజానికి ఉపయోగపడే ట్రైనింగ్స్ ఇస్తూ ముందుకు వెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రీజియన్ 2 ప్రెసిడెంట్ కోట్ల సాయికిరణ్, కోటా సరిత నారాయణ కవిత, గూడూరు అంజిరెడ్డి, వీరవెల్లి శ్రీలత, హర్షిత, , రవీంద్ర చారి, బాలు, సరిత మొదలగు ట్రైనర్లు పాల్గొన్నారు. యువతకి ప్రేరణ కలిగించి వారి లక్ష్యాలు సాధించే విధంగా జ్ఞాన నైపుణ్యాలు అందించడం, సమాజ సేవతో దేశాభివృద్ధిలో పాల్గొనడం తన కర్తవ్యం అని తెలియజేశారు.

# నీటి సంరక్షణ పై అవగాహన సదస్సు




నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ): ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని పీఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నేరేడుచర్ల నందు విద్యార్థులకు నీటి సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిజిఆర్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకర్ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్ మార్చి 22న ప్రపంచ జల దినోత్సవం జరుపుకోవాలని తీర్మానించిందని 1993 నుండి ఇట్టి నీటి దినోత్సవం జరుపుకుంటున్నామని మంచినీటి వనరుల సంరక్షణ,సరైన వాడకం మరియు గ్లోబల్ వాటర్ క్రైసిస్పై అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ సంవత్సర నినాదం నీరు ప్రవహిస్తే సమానత్వం పెరుగుతుందనీ (Where Water Flows, Equality Grows) ప్రతి ఒక్క పౌరుడు నీటి పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ "జల సంరక్షణతోనే జీవకోటి మనుగడ" ముడిపడి ఉందని ప్రతి ఒక్కరూ జల సంరక్షణకు బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎం జానకి రాములు ఆర్ శౌరి, వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహా రావు మాధవి నాగమణి హెచ్ఎం ఎన్ వి రామ్మూర్తి బాలు లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

# విప్లవ వీరుల త్యాగాలు నేటి యువతరానికి... అజరామరంగా నిలుస్తాయి



-అఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిలక రాజు శ్రీను వాఖ్య

నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక ): దేశ స్వాతంత్రం కోసం అమూల్యమైన తమ ప్రాణాలను తృణప్రయంగా అర్పించిన వీర స్వాతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 95వ వర్ధంతి సభను సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మాట్లాడుతూ.... ఎందరో మహానుభావులు త్యాగ ఫలితంతో మరెందరో విప్లవ వీరుల అసమాన త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్రాన్ని నేడు పాలకులు విదేశీ శక్తులకు ధారబోస్తున్నారని మతం పేరుతో కులం పేరుతో సమాజాన్ని చీలికలు పేలికలు చేస్తున్నారని మూడో ప్రపంచ యుద్ధ మహమ్మారి కళ్ళ ముందు ఉన్నా కనీసం ఖండించలేని స్థితిలో ఈ దేశ ప్రధాని ఉండటం శోచయమని మోడీ మౌనం దేశానికి శాపంగా మారే ప్రమాదం ఉందని వారు అన్నారు. దేశంలోని వామపక్ష శక్తులన్నీ ఐక్యం కావలసిన సమయం ఆసన్నమైందని ఈ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాలన్నా, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకుల నిజస్వరూపాన్ని ప్రజలకు వివరించాలన్నా వామపక్ష పార్టీలు ఏకమై బలోపేతం అయ్యి మతోన్మాద శక్తులను వెనక్కి కొట్టాలని లేకపోతే ఈ దేశం మళ్ళీ విదేశీ శక్తులకు దాసోహం కాక తప్పదని అంబానీ ఆధాని లాంటి వారికి వేలాది కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనాన్ని అప్పనంగా అందిస్తున్నారని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేశారని కనీసం వారికి సమ్మె చేసుకునే హక్కు కూడా లేకుండా పోయిందని వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విఫలయత్నం చేస్తుందని అందుకనే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను చట్టబద్ధత చేయాలంటే చేయలేకపోతున్నారని దేశవ్యాప్తంగా జన గణనలో కులగణన చేయడానికి కేంద్ర ప్రభుత్వం జంకుతోందని వారు దుయ్యబట్టారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్ మాజీ కౌన్సిలర్ తాళ్లూరి సాయి యువజన నాయకులు రాపోలు నవీన్ జింకల భాస్కర్ తక్కిళ్ళ నాగార్జున ఎర్రమాద శేఖర్ చందమళ్ళ సాయి మెలుసు ప్రశాంత్ అనిల్ సత్యనారాయణ శ్రీరాములు రమేష్ పాల్గొన్నారు

# సుష్మ అధ్యక్షుడిగా గుగ్గిళ్ళ జగన్ గౌడ్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజక వర్గం,చేర్యాల మండల కమిటి మరియు పట్టణ కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సభ చేర్యాల పార్టీ కార్యాలయం లో క్రిష్ణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జరిగిన సభ లో సత్తిరెడ్డి మాట్లాడుతూ,షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్లు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి,ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వలస పాలకులపై వీరోచిత పోరాటం చేసి అమరులయ్యారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాలకు స్వేచ్ఛా భారతాన్ని అందించేందుకు వారు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భగత్ సింగ్ కలలుగన్న సమసమాజం కుల,మత భేదాలు లేని, ధనిక–పేద,తారతమ్యాలు లేని,అవినీతి రహిత సమాజ నిర్మాణం నేటికీ సాధించాల్సిన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అయితే నేటి యువత ఆ దిశగా పూర్తిగా పయనించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు, ముఖ్యంగా,గంజాయి,డ్రగ్స్ వంటి సామాజిక విపత్తులకు దూరంగా ఉండి,క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని,కమ్యూనిస్టు &,ప్రజాస్వామ్య విలువలు గల పార్టీలలో చేరి ఈ దేశాని బీజేపీ అనే మతోన్మాద పార్టీ నుండి కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు,అప్పుడే భగత్ సింగ్ కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. పాఠ్యాంశాల్లో భగత్ సింగ్ జీవిత చరిత్రను చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సభ అనంతరం పట్టణంలో పార్టీ కార్యాలయం నుండి సినిమా టాకీస్ వరకు బారి బైక్ ర్యాలీ తీయడం జరిగింది,ఈ సభ,& బైక్ ర్యాలీ లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగే క్రిష్ణ రెడ్డి,చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్,కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు,అముదాల నర్సిరెడ్డి,పోలోజుశ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్,రేపాక కుమార్,బక్కెల్లి బాలకిషన్,నంగి మైస్సయ్య,తాడురి భరత్,తాడురి నరేష్, ఎర్రబోసు అశోక్,మెర్గోజు మహేష్,యాడారం బ్రాహ్మణయ్య,కృపాకర్, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

(మన ప్రజా ప్రతినిధి మార్చ్ 23):దౌల్తాబాద్: సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం పురోగతిపై సోమవారం కీలక సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పవన్ కుమార్, డి.ఈ శ్రీనివాస్ కలిసి ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులు ఇండ్ల నిర్మాణ పనుల ప్రగతి, లబ్ధిదారుల ఎంపిక, నిధుల వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పనులను వేగవంతం చేసి, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో డిప్యూటీ ఎమ్మార్వో జహీర్, ఆర్ఐ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని సమయానికి పూర్తి చేయవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజలకు గృహ వసతి కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు

# భగత్ సింగ్ ఆశయాల సాధన కు యువత ముందుకు రావాలి




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం,చేర్యాల మండల కమిటి మరియు పట్టణ కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సభ చేర్యాల పార్టీ కార్యాలయం లో క్రిష్ణ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం జరిగిన సభ లో సత్తిరెడ్డి మాట్లాడుతూ,షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్‌లు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి,ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వలస పాలకులపై వీరోచిత పోరాటం చేసి అమరులయ్యారని గుర్తుచేశారు.భవిష్యత్ తరాలకు స్వేచ్ఛా భారతాన్ని అందించేందుకు వారు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.భగత్ సింగ్ కలలుగన్న సమసమాజం కుల,మత భేదాలు లేని, ధనిక–పేద,తారతమ్యాలు లేని,అవినీతి రహిత సమాజ నిర్మాణం నేటికీ సాధించాల్సిన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అయితే నేటి యువత ఆ దిశగా పూర్తిగా పయనించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు, ముఖ్యంగా,గంజాయి,డ్రగ్స్ వంటి సామాజిక విపత్తులకు దూరంగా ఉండి,క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.ముఖ్యంగా యువత మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని,కమ్యూనిస్టు &,ప్రజాస్వామ్య విలువలు గల పార్టీలలో చేరి ఈ దేశాని బీజేపీ అనే మతోన్మాద పార్టీ నుండి కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు,అప్పుడే భగత్ సింగ్ కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు.పాఠ్యాంశాల్లో భగత్ సింగ్ జీవిత చరిత్రను చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.సభ అనంతరం పట్టణంలో పార్టీ కార్యాలయం నుండి సినిమా టాకీస్ వరకు బారి బైక్ ర్యాలీ తీయడం జరిగింది,ఈ సభ,& బైక్ ర్యాలీ లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగే క్రిష్ణ రెడ్డి,చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్,కొమురవెల్లి మండల కార్యదర్శి తాడురీ రవీందర్, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు,అముదాల నర్సిరెడ్డి,పోలోజుశ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్,రేపాక కుమార్,బక్కెల్లి బాలకిషన్,నంగి మైస్సయ్య, తాదురి భరత్,తాడురి నరేష్, ఎర్రబోసు అశోక్,మెర్గోజు మహేష్,యాడారం బ్రాహ్మణయ్య,కృపాకర్, తదితరులు పాల్గొన్నారు

# వరి సేకరణపై అసెంబ్లీలో పల్లా ఫైర్

**-రికార్డు సేకరణ ఎక్కడ?**
**-వరి సేకరణలో ఆలస్యమెందుకని ఆగ్రహం**
**-యాబై లక్షల అనుమతి మిగతా వరి ఏంటని ప్రశ్న..?**
**-బోనస్,బకాయిలు వెంటనే ఇవ్వాలి**
**-వరి కొనుగోళ్లలో నిజాలు బయటపెట్టిన పల్లా..**
**-రైతుల కష్టాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి**







మన ప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ :జనగామ నియోజకవర్గం,రాష్ట్రవ్యాప్తంగా ఎదురు చూస్తున్న రైతుల వరి సేకరణ అంశంపై అసెం బ్లీలో సోమవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఫైర్ అయ్యారు.రాష్ట్రంలో వరి కొనుగోళ్లపై ప్రభుత్వం చెప్పే గణాంకాలు,వాస్తవ పరిస్థితులు మధ్య వ్యత్యాసం ఉంది..రికార్డు స్థాయిలో వరి సేకరణ చేశామని చెబుతున్న ప్రభుత్వం,ఆ రికార్డు ఎక్కడ? అని పల్లా ప్రశ్నించారు. కొనుగోళ్లలో ఉన్న అసలు నిజాలను బయటపెట్టారు.వరి సేకరణలో ఆలస్యం ఎందుకు జరుగు తోందని ప్రభుత్వాన్ని నిలదీశారు.ప్రభుత్వం యాబై లక్షల టన్నుల వరి కొనుగోలుకు అనుమతి ఇచ్చిందని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డిని మిగిలిన వరి పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. రైతులకు చెల్లించాల్సిన బోనస్,బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతులు ఎదుర్కొంటున్న కష్టా లను అర్థం చేసుకుని తక్షణ చర్యలు తీసుకో వాలని ప్రభుత్వాన్ని పల్లాకోరారు.రాష్ట్రవ్యాప్తంగా వరి సేకరణ కోసం రైతులు ఎదురుచూస్తున్నారుకేంద్రం కేవలం యాబై లక్షల మెట్రిక్ టన్నులకు మాత్రమే అనుమతి ఇచ్చిందని ముఖ్యమంత్రి చెప్పడం రైతుల్లో అయోమయం కలిగించింది.ప్రభుత్వం ప్రతి సీజన్‌లో రికార్డు స్థాయి సేకరణ అని చెప్పినా,అధి కారిక గణాంకాల్లో అది కనిపించడం లేదు.గత ప్రభుత్వం కాలంలో (201920 నుండి 202223 వరకు) ప్రతి సంవత్సరం వంద లక్షల మెట్రిక్ టన్నులకుపైగా వరి సేకరణ జరిగిందని గుర్తుచేశారు.ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ఆ స్థాయిలో సేకరణ చేయలేక పోయింది. 202324లో రెండు సీజన్లు కలిపి సుమారు 95.31 లక్షల మెట్రిక్ టన్నులు, 202425లో సుమారు 100.31 లక్షల మెట్రిక్ టన్నులే సేక రించారు.రికార్డు సేకరణ ఎక్కడ జరుగుతోందో ప్రభుత్వం స్పష్టం చేయాలని ప్రశ్నించారు.కేంద్రం ఇచ్చిన యాబై లక్షల టన్నులు ఒక సీజన్‌కా లేదా రెండు సీజన్ల కా అనేది క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.వరి సేకరణ కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమవుతున్నాయి జనగామలో ఆలస్యంతో మార్కెట్ ధర రూ.16001700 వరకు పడిపోయింది.సీఎం ప్రకటించిన రూ.1800 ధర సరిపోదు.వాస్తవానికి రూ.2400 రావాలని,బోనస్ కలిపితే రూ.2900 వరకు రావాల్సి ఉంది..1700 నుంచి 1800 పెంపు రైతులకు న్యాయం కాదని అభిప్రాయపడ్డారు.మొక్కజొన్నల మాదిరిగా వరి సేకరణను సమయానికి ప్రారంభిం చాలి.అవసరం వచ్చినప్పుడు మాత్రమే కేంద్రాలు ప్రారంభిస్తారా అని ప్రశ్నించారు.బోనస్ దొడ్డు వరికి ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదు..సన్న వరికే బోనస్ ఇస్తున్నారు.గత యాసంగికు సంబంధించిన రూ.12,800 కోట్ల బకాయిలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి.ఆ బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు.

# ఆరు గ్యారంటీల అమల్లో విఫలం

## అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా బీజేపీ నేతల ముందస్తు అరెస్టులు



హుస్నాబాద్ నియోజకవర్గం మనప్రజాప్రతినిధి.23: చిగురుమామిడి మండలం లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ నాయకులు విమర్శించారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు పిలుపుమేరకు నిర్వహించిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి హైదరాబాద్ వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారని పేర్కొన్నారు ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, అరెస్టులతో పార్టీ ఉద్యమాలను అణచివేయలేరని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు అరెస్టు అయిన వారిలో బీజేపీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్ ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య మాజీ ఉప సర్పంచ్ బుద్ధార్తి మహేందర్, కోశాధికారి పన్యాల శ్రీధర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు దొంత కర్ణకర్ బీజేపీ యువమోర్చా మండల ఉపాధ్యక్షులు పెసరి హరీష్ తదితరులు ఉన్నారు

# అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం బిజెపి నాయకులు ముందస్తు అరెస్టు




హుస్నాబాద్ మార్చి //. మన ప్రజాప్రతినిధి. 23: అక్కడ పేట మండలంలోనిభారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్, రామ్ చందర్ రావు పిలుపుమేరకు కాంగ్రెస్ 6 గ్యారెంటీ అమలుతో పాటు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండతో బిజెపి ఆధ్వర్యంలోఅసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా,ముందస్తు అరెస్టు చేసి అక్కన్నపేట పోలీస్ స్టేషన్ నిర్బంధించడం జరిగింది. అరెస్ట్ అయిన అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామాంచ మహేందర్ రెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్, మాజీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరచారీ, అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్ , మడక రవికుమార్

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తాం




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం,భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. భగత్ సింగ్ 95వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం చేర్యాల పట్టణంలోని అంగడి బజారు షాదీఖాన ఫంక్షన్ హాల్ లో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడిన భగత్ సింగ్ మండే అగ్ని గోళం జ్వలించే నిప్పుకణికలా రెపరెపలాడే విప్లవ పతాక భగత్ సింగ్ పేరు వింటేనే ప్రతీ భారతీయుడి రోమాలు నిక్కబొడుచేలా 23 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడిన గొప్ప వీరుడన్నారు. తన స్నేహితులు విప్లవ యోధులైన సుఖ్ దేవ్,రాజ్ గురు లతో పాటు అసువులు బాశాడని, నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారి ముగ్గురిని వరుసగా నిల్చోబెట్టి ఉరి తీసిందన్నారు. దేశం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత ఆదర్శంగా తీసుకుని పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, సిపిఐ మండల కోశాధికారి నంగి కనకయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు గూడెపు సుదర్శన్, కొమురవేల్లి మండల సహాయ కార్యదర్శి బూరుగు సత్తయ్య గౌడ్, మహిళా సమాఖ్య డివిజన్ నాయకురాలు సుంకోజు రజిత, గూడెపు సంతోష, మల్లం అంజయ్య, ఆత్మకూరి హరికృష్ణ, బింగి పోషయ్య, శేఖర్, నవీన్,సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారాలు అందుకున్న హుస్నాబాద్ పద్మశాలీలు



హుస్నాబాద్ మార్చి.//మన ప్రజాప్రతినిధి.23: తెలంగాణ పద్మశాలి ఉగాది పురస్కారాలు కార్యక్రమం ఈనెల 21,22న భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ చేనేత వేదిక, పద్మశాలి సంఘం, వ్యాపార నెట్ వర్క్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని కేబిఎన్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఉగాది పండుగ సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పద్మశాలి ఉగాది పురస్కారాలు ఘనంగా ప్రదానం చేయబడ్డాయి. పద్మశాలి సమాజానికి చెందిన వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వ్యక్తులను గుర్తించి ఈ అవార్డులు అందజేశారు. చేనేత, సామాజిక సేవ, విద్య, సాంస్కృతిక రంగాలలో విశేష కృషి చేసిన వారికి ఈ పురస్కారాలు ఇవ్వడం విశేషం.ఈ సందర్భంగా హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన గాజుల భగవాన్ నేత, వెలదండి లక్ష్మిపతి, దూడం నాగభూషణం, చింతకింది సుజాత శ్రీనివాస్, వడ్డేపల్లి అరుణ, పంతం కన్యాకుమారి, కోమటి లింగమూర్తి, బూట్ల రాజమల్లయ్య, సబ్బని శ్రీదేవి, పాము స్వరూప రాజన్న , పోగుల సుకన్య లకు ఈ పురస్కారాలు లభించాయి.ఈ గౌరవం హుస్నాబాద్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. అవార్డు గ్రహీతలను పలువురు ప్రజాప్రతినిధులు, పద్మశాలి కుల సంఘ నాయకులు అభినందించారు.పద్మశాలి ఉగాది పురస్కారాలు సమాజంలో ప్రతిభను వెలికితీసి అందించడం పట్ల స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి




(మన ప్రజా ప్రతినిధి మార్చ్ 23)//దౌల్తాబాద్: సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం పురోగతిపై సోమవారం కీలక సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పవన్ కుమార్, డి.ఈ శ్రీనివాస్ కలిసి ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అధికారులు ఇండ్ల నిర్మాణ పనుల ప్రగతి, లబ్ధిదారుల ఎంపిక, నిధుల వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పనులను వేగవంతం చేసి, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సమా వేశంలో డిప్యూటీ ఎమ్మార్వో జహీర్, ఆర్ఐ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని సమయానికి పూర్తి చేయవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు.స్థానిక ప్రజలకు గృహ వసతి కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు

# నిధులు ఫుల్ అభివృద్ధి నిల్
# హుస్నాబాద్ పురపాలక సంఘ పనితీరు

హుస్నాబాద్. మార్చి మన// ప్రజాప్రతినిధి. 23:అభివృద్ధిలో పూర్తి అవినీతి నడుస్తున్న డ్రైనేజీలు మరియు సిమెంట్ రోడ్లు హుస్నాబాద్ మున్సిపాలిటీలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ శాఖ అండదండలతోనే విచ్చలవిడిగా అవినీతి సెట్ బ్యాక్ లేకుండా పరిమిషన్ లేకుండా ఇండ్ల నిర్మాణం చేపట్టిన కూడా టిపిఎస్ సంబంధించిన కార్యాలయము అధికారి స్పందించడం లేదు కాబట్టి వీటిపై కూడా పాలకవర్గం దృష్టి సారించాలి అన్ని తానై నడిపిస్తున్నటువంటి అభివృద్ధికి అత్యధిక నిధులు తెస్తున్న తెస్తూ హుస్నాబాద్ ను ఒక అందమైన నగరంగా తీర్చిదిద్దుతున్న హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు ప్రత్యేకమైన దృష్టి సారిస్తూ అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుందిమెయిన్ రోడ్ డివైడర్ల యందు చెట్లకు అక్కర రానటువంటి మట్టి పోస్తున్నారు వెంటనే పాలకవర్గం మరియు కమిషనర మాట్లాడి చెట్లు వచ్చే మట్టిని పోయించాలని డిమాండ్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీ అయ్యేవరకు ఉన్నటువంటి పారిశుద్ధ సిబ్బంది గురించి తీసుకున్న వారిని పారిశుద్ధ సిబ్బందికే వేయించాలని కొత్త పాలకవర్గానికి విజ్ఞప్తి పైరవీలతో పారిశుధ్య సిబ్బంది కొన్ని ఏళ్ల నుండి అధికారులకు వత్తాసు పలుకుతూ మున్సిపల్ కార్యాలయంలో తక్కువ సిబ్బంది పేరుతో పాతుకపోయిన వారిని













వెంటనే పారిశుద్ధసిబ్బంది గా నియమించాలని కొత్త పాలకవర్గానికి విజ్ఞప్తి మున్సిపల్ కార్యాలయంలో తక్కువ సిబ్బంది ఉంటే హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో ఎంతోమంది నిరుద్యోగులు ఉన్నారు అర్హతను పట్టి మంత్రి గారితో మరియు కలెక్టర్ తో మాట్లాడి ఔట్సోర్సింగ్ విధానంలా తీసుకోవాలని కొత్త పాలకవర్గానికి సూచన పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా పారిశుద్ధ సిబ్బంది లేకపోవడం వల్ల ఎక్కడి చెత్త అక్కడే ఎక్కడ డ్రైనేజీలు అక్కడే తీసివేయకుండా దుర్గంధంతో హుస్నాబాద్ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేయడం జరుగుతుంది కాబట్టి మున్సిపాలిటీలో పారిశుద్ధ సిబ్బంది గురించి 113 మందిని నియమించడం జరిగింది. అవసరాలరీత్య పైరవీలతో ఉన్నవారు మున్సిపల్ కార్యాలయంలో దాదాపు 30 మంది పనిచేయడం జరుగుతుంది. కాబట్టి వెంటనే తొలగించాలి హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పాలకవర్గము ఎన్ని ప్రభుత్వ భూములు ఉన్నాయో వివరాలు తెలుసుకొని కాపాడాలని విజ్ఞప్తి అభివృద్ధి చెందుతున్న హుస్నాబాద్ పట్టణానికి అత్యవసరంగా సీసీ కెమెరాలు కావాలని కాబట్టి పాలకవర్గము హుస్నాబాద్ మొత్తానికి సీసీ కెమెరాలు అమర్చే విధంగా పాలకవర్గము కృషి చేయాలని కోరడం జరుగుతుంది. సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల హుస్నాబాద్ పట్టణంలో దొంగతనాలు మరియు అసాంఘిక కార్యక్రమాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి కాబట్టి వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా పాలకవర్గం దృష్టి చారించాలి గత మున్సిపాలిటీ లోనే హుస్నాబాద్ మున్సిపల్ లో సుందరీ కరణ మరియు సిగ్నల్ లైట్ల గురించి నిధులు కేటాయించడం జరిగింది కమిషన్ గారిని అడుగుతే తక్కువ ఉన్నందున టెండర్ పేద లేకపోయినా అంటున్నారు కాబట్టి ఈ పాలకవర్గము వెంటనే సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసే విధంగా బడ్జెట్లో నిధులు కేటాయించి సుందరీ కరణ కూడా నిధులు కేటాయిస్తూ తీర్మానం చేయాలని వినతిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి 94 రోజుల కార్యక్రమము పూర్తిగా వైఫల్యం చెందినది అనేదందుకు కారణమే ఇది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము పెట్టినటువంటి 94 రోజులు పనులను చిత్తశుద్ధితో అమలు చేయాలి వార్డుల వారీగా పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలి దాని ద్వారానే హుస్నాబాద్ మున్సిపాలిటీ అనుకున్నటువంటి లక్ష్యం నెరవేరుతుంది కలలుగన్న మంత్రి గారి యొక్క సహకారం పూర్తయితదని తెలియజేస్తున్నాము భవదీయ కవ్వ వేణుగోపాల్ రెడ్డి భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ హుస్నాబాద్ మున్సిపల్ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు

## ఇంధన సంక్షోభం.. నగరంలో పెట్రోల్ బంకుల మూత

**-యుద్ధ ప్రభావంతో సరఫరాలో అంతరాయం**
**-నో స్టాక్ బోర్డులతో వాహనదారుల ఇబ్బందులు**
**-అడ్వాన్స్ లేకుండా ఇంధనం ఇవ్వలేమంటున్న యజమానులు**



హైదరాబాద్, మార్చి 23 (మనప్రజాప్రతినిధి): ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశంలో ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న పెట్రోల్ బంకులు తాత్కాలికంగా మూతపడటం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ప్రధాన కూడళ్లలో ఉన్న బంకులు కూడా వరుసగా మూతబడుతున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. సోమాజిగూడ, ఎస్సార్ నగర్ వంటి కీలక ప్రాంతాల్లోని పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తున్నాయి. దీంతో వాహనదారులు అందుబాటులో ఉన్న కొద్ది బంకుల వద్ద బారులు తీరుతూ గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పెట్రోల్ బంకుల యజమానులు చెబుతున్న వివరాల ప్రకారం, యుద్ధానికి ముందు చమురు కంపెనీలు క్రెడిట్ సదుపాయం కల్పించేవని, ప్రస్తుతం ఆ సౌకర్యాన్ని నిలిపివేశారని తెలుస్తోంది. కొత్తగా ఇంధన సరఫరా పొందాలంటే ముందస్తుగా డబ్బులు చెల్లించాల్సి వస్తోందని, దీనివల్ల సరఫరా మరింత ఆలస్యమవుతోందని వారు అంటున్నారు. దీంతో చిన్న స్థాయి బంకులు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయి. ఇదిలా ఉండగా, ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం కొంత ఉపశమనంగా భావిస్తున్నారు. ఇరాన్ కూడా ఈ నిర్ణయానికి సానుకూలంగా స్పందించే అవకాశమున్నట్లు సమాచారం. అయితే పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి రావడానికి కొంత

## రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలిసిన పోలీసు ఉన్నతాధికారులు



హైదరాబాద్, మార్చి 23 (మన ప్రజాప్రతినిధి): తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు రాజ్ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, ప్రొవిజనింగ్ & లాజిస్టిక్స్ విభాగం ఐజీ గజరావు భూపాల్ పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర పోలీస్ శాఖకు సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా పోలీస్ శిక్షణ, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ నిర్వహణ వంటి అంశాలపై అధికారులు గవర్నర్‌కు వివరించినట్లు తెలిసింది. పోలీస్ అకాడమీ కార్యకలాపాలు, శిక్షణా విధానాలు, భద్రతా వ్యవస్థల బలోపేతంపై అధికారులు వివరాలు అందజేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు చేపడుతున్న చర్యలను కూడా గవర్నర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పోలీస్ శాఖ పనితీరును అభినందించినట్లు సమాచారం. ప్రజల భద్రత కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించినట్లు తెలిసింది. ఈ సమావేశం రాష్ట్ర పోలీసు వ్యవస్థ అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

